RNI TITLE CODE: 16425 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి - 01 సంచిక - 308 పేజీలు - 04 వెల - 05/- గురువారం18 జూలై 2024



# శ్వేత పత్రాల ఎఫెక్ట్..


## ఢిల్లీకి వైసీపీ నేతల క్యూ..!

ఆంధ్ర ప్రగతి అమరావతి జూలై 17:
వైసీపీ సర్కార్ అవినీతిని చంద్రబాబు ఎండగడుతున్నారు.గత ప్రభుత్వం హయాంలో జరిగిన దోపిడీని, అవినీతి, అక్రమాలను బయటకు తీస్తున్నారు.వరుసగా శ్వేత పత్రాలను విడుదల చేస్తూ..వైసీపీ నేతల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నారు. ఇప్పటివరకు నాలుగు శ్వేత పత్రాలను విడుదల చేశారు. చివరిగా నిన్న భూదోపిడి పై విడుదల చేసిన శ్వేత పత్రంతో వైసీపీ నేతలు బెంబేలెత్తి పోతున్నారు. తమకు ఇబ్బందులు తప్పవని భావిస్తున్నారు. వాటి నుంచి తప్పించుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.వైసిపి హయాంలో చాలామంది కీలక నేతలపై భారీ అవినీతి ఆరోపణలు వచ్చాయి. సొంత పార్టీ శ్రేణులే వారిపై విమర్శలు చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత.. వరుసగా శ్వేత పత్రాలు విడుదల చేయడంతో.. తమపై ప్రాథమిక దర్యాప్తు చేశారని వైసీపీ నేతలు ఒక అంచనాకు వస్తున్నారు. అందుకే తమ అరెస్టులు ఉంటాయని అనుమానిస్తున్నారు. కేసులతో వెంటాడుతారని కూడా భావిస్తున్నారు. దాని నుంచి తప్పించుకోవాలంటే పార్టీ మారడం శ్రేయస్కరమని అనుకుంటున్నారు. తెలుగుదేశం పార్టీలో చేరాలని ఎక్కువ మంది ప్రయత్నిస్తున్నారు. కానీ ఇప్పటికే అటువంటి నేతలు విషయంలో చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో దూకుడుగా వ్యవహరించి, అవినీతికి పాల్పడిన నేతలను పార్టీలో చేర్చుకునే ప్రసక్తి లేదని తేల్చి చెప్తారు. అన్ని జిల్లాల నాయకులకు కూడా స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

జనసేన కూడా ఈ విషయంలో ఫుల్ క్లారిటీతో ఉంది. క్షేత్రస్థాయిలో బలం పెంచుకోవాలని చూస్తోంది. అయితే అది చేరికల ద్వారా కాకుండా.. సభ్యత్వ నమోదు, ప్రజా సమస్యలపై పోరాటం వంటి వాటితో సాధించాలని చూస్తోంది. ఎన్నికలకు ముందు కొంతమంది జనసేన నుంచి బయటకు వెళ్లిపోయారు.

మిగతా 2లో






# నరసాపురం ఎంపీడీఓ అదృశ్యంపై విచారణ చేపట్టండి.!

-నరసాపురం ఫెర్రీ బకాయిల వివరాలు అందించండి.
-అధికారులకు ఆదేశాలు జారీ చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్.

ఆంధ్ర ప్రగతి అమరావతి జూలై 17:
నరసాపురం ఎంపీడీఓగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న శ్రీ ఎమ్. వెంకటరమణారావు అదృశ్యం, అందుకు దారి తీసిన పరిస్థితులపై సమగ్ర విచారణ చేపట్టాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ ఆదేశించారు. అదృశ్యమైన అధికారి ఆచూకీ కనిపెట్టే చర్యలను వేగవంతం చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. శ్రీ వెంకట రమణారావు రాసిన లేఖ, అందులోని వివరాల గురించి ఆరా తీశారు. నరసాపురం ఫెర్రీ కాంట్రాక్టర్ బకాయిలు అంశాన్ని లేఖలో ప్రస్తావించిన విషయాన్ని అధికారులు ఉప ముఖమంత్రివర్యులు దృష్టికి తీసుకువచ్చారు. ఫెర్రీ బకాయిల వివరాలు, ఈ విధంగా బకాయిలుపెడుతున్నవారి వివరాలను తక్షణమే అందించాలని ఉప ముఖ్యమంత్రి గారు తెలిపారు. ఒక అధికారి అదృశ్యమయ్యే పరిస్థితికి కారకులైనవారిపై చట్ట ప్రకారం చర్యలకు ఉపక్రమించాలని ఆదేశించారు.

## గూగుల్ టేక్అవుట్ ద్వారా ఆధారాలు సేకరించాలి.

-ఉండిఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు.




ఆంధ్ర ప్రగతి అమరావతి జూలై 17:
గత ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి జగన్ ప్రమేయంతోనే తనపై హత్యాయత్నానికి కుట్ర జరిగిందని ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు ఆరోపించారు. జగన్ చేయించిన కుట్ర ఇది అని ధ్వజమెత్తారు. " వైఎస్ వివేకా హత్యకేసులో గూగుల్ టేక్అవుట్ ఆధారంగా ఎవరెవరికి ఫోన్లు వెళ్లాయో గుర్తించినట్టుగా ఈ కేసులో కూడా ఆధారాలు సేకరిస్తే తాడేపల్లి ప్యాలెస్కు ఎన్ని ఫోన్లు వెళ్లాయో తెలుస్తుంది. ముఖ్యమంత్రి ప్రమేయం లేకపోతే ఉదయం 9గంటలకు ఫిర్యాదు తీసుకుని.. 10గంటలకు ఎస్ఐఆర్ నమోదు చేసి, కంప్లైంట్ ఇచ్చిన వ్యక్తిని, సాక్షిని ఏకకాలంలో విచారించకుండానే గంటన్నర వ్యవధిలో మంగళగిరి నుంచి హైదరాబాద్కు 25 మంది పోలీసులతో వచ్చి అరెస్టు చేయడం సాధ్యమయ్యే పనేనా.?జగన్ ఆదేశాల మేరకు సీతారామాంజనేయులు ప్లాన్ చేయగా.. పీవీ సునీల్ కుమార్, సునీల్ నాయక్, విజయ్పాల్ పకడ్బందీగా అమలు చేశారు. సీఐడీ కార్యాలయంలో చిత్రహింసలకు గురి చేసి చంపాలని చూశారు. వారు కొట్టిన దెబ్బలకు నేను చనిపోతే వారిపై కేసు రాకుండా ముందస్తుగానే వైద్య బృందాన్ని సిద్ధం చేసి పెట్టుకున్నారు. శ్రీకాంత్ అనే కార్డియాలజిస్ట్ నా కాళ్లకు తగిలిన దెబ్బలు చూసి బ్లడ్ తిన్నర్ వాడమని చెప్పారు. అప్పుడు నాకు బీపీ చెక్ చేయగా 160/110 ఉంటే.. 120/80 ఉన్నట్లు గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ ప్రభావతి వైద్య నివేదిక అందజేశారు" అని రఘురామకృష్ణరాజు ఆరోపించారు.


# శాంతిభద్రతల అంశంపై శ్వేతపత్రం

## విడుదల చేయనున్న సీఎం చంద్రబాబు.!

ఆంధ్ర ప్రగతి అమరావతి జూలై 17:
శాంతిభద్రతల అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు శ్వేతపత్రం విడుదల చేయనున్నారు. గురువారం మధ్యాహ్నం 3గంటలకు రాష్ట్ర సచివాలయంలో శ్వేతపత్రం విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. గడచిన ఐదేళ్లలో శాంతిభద్రతల పరంగా రాష్ట్రంలో వ్యవహరించిన తీరు, అక్రమ కేసులు, నిర్బంధకాండ, ప్రతిపక్షాల అణచివేత, పౌరులపై నమోదైన కేసులు తదితర అంశాలపై శ్వేతపత్రం ద్వారా వివరాలు వెల్లడించే అవకాశం ఉంది. భావప్రకటనా స్వేచ్ఛను అడ్డుకునేలా గత పాలకులు వ్యవహరించిన తీరు, సాధారణ పౌరుల



పైనా కేసులు నమోదు చేసిన వ్యవహారం, ఎస్సీలపై దాడులు, హత్య కేసులు తదితర అంశాలనూ ప్రస్తావించే అవకాశముంది. అమరావతి రైతుల ఉద్యమాన్ని అణచివేసేలా అప్పట్లో వైకాపా ప్రభుత్వం వ్యవహరించిన తీరు, డాక్టర్ సుధాకర్, దళితుడైన డ్రైవర్ సుబ్రమణ్యం, కోడి కత్తి కేసు వ్యవహారంలో గత ప్రభుత్వం వైఖరి, వివేకా హత్యకేసులో కేంద్ర దర్యాప్తు సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం సహకరించకపోవటం వంటి అంశాలను శ్వేతపత్రంలో ప్రస్తావించనున్నట్టు తెలుస్తోంది. గడచిన ఐదేళ్లుగా హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్లు పెద్ద ఎత్తున నమోదైన అంశాలను కూడా ప్రజల ముందుకు తీసుకురానున్నట్టు సమాచారం.



## డిఎన్ఏ గురించి చెప్పమంటే.. డైవర్ట్ చేస్తావు ఎందుకు సాయి రెడ్డి.?

2లో

# కష్టాల్లో ఉన్న ప్రజలకు ఆపన్నహస్తం మంత్రి నారా లోకేష్.!

-మీ కమిట్ మెంట్ కు హ్యాట్సాఫ్ అంటూ నెటిజన్ల ప్రశంసలు.

మంత్రి లోకేష్ చొరవతో గల్ఫ్ బాధితుడు శివ కథ సుఖాంతం.

ఆంధ్ర ప్రగతిఅమరావతి జులై 17:
కష్టాల్లో ఉన్న వారెవరైనా సాయం కోరితే నేనున్నానని భరోసానివ్వడం యువనేత నారా లోకేష్ నైజం. ఈ అరుదైన లక్షణమే ఆయనను కోట్లాదిమంది ప్రజల అభిమాన నేతగా మార్చింది. ఏజంట్ల చేతిలో మోసపోయి గల్ఫ్ లో చిక్కుకున్న శివ ఉదంతం చివరకు మంత్రి లోకేష్ చొరవతో చివరకు సుఖాంతమైంది. తాజాగా అన్నమయ్య జిల్లా చింతపర్తికి చెందిన శివ పొట్టకూటి కోసం గల్ఫ్ వెళ్లి అక్కడ పడుతున్న ఇబ్బందుల తాలూకూ వీడియోను సోషల్ మీడియాలో పోస్టు చేయగా, వైరల్ అయిన విషయం తెలిసిందే.



మిగతా 2లో





## పప్పు అన్నారు

4లో

పటిష్టంగా తయారైన రాహుల్ లోకేష్.!

# శిల్పా వెంచర్ వెలవడానికి సహకరించిన ఏ ఒక్కరిని వదిలిపెట్టను.!

## -కేసి కెనాల్ కాలువను పరిశీలించిన ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ.






ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ జూలై 17:
ఆళ్ళగడ్డ పట్టణం లోనీ శిల్పా వెంచర్ పక్కన ఉన్న సాగు నీటి కేసి కెనాల్ కాలువను ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ బుధవారం పరిశీలించారు.
ఈ సంవత్సరం వర్షాలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో పంటలకు కూడా కాలువ నుండి నీరు విడుదల చేసే సమయం కావడంతో పంట పొలాలకు పారే కేసి కెనాల్ సాగు నీటి కాలువ ను దౌర్జన్యంగా శిల్పా వెంచర్ వేసి కాలువను పూడ్చి వేశారని ఈ సమస్యను పరిష్కరించాలని రైతులు ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ..
ఆళ్ళగడ్డలో వేసిన శిల్పా వెంచర్ ద్వారా చేసిన దౌర్జన్యాలను , అరాచకాలను ఎన్నికల ముందు మీడియా ముఖంగా వెల్లడించడం జరిగిందనీ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు.
మేము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అధికార పార్టీ నాయకుల అరాచకాలకు బయటపెడుతుంటే తమపై బురదజల్లే కార్యక్రమాలు చేస్తున్నామని అవహేళన చేశారనీ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ అన్నారు.అక్రమంగా కాలువను పూడ్చిన ఈ శిల్పా వెంచర్ కు సంబంధించిన నిజాలను బయట పెట్టేందుకే ఈ ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగిందని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు.
ఆళ్ళగడ్డ లో ఈ శిల్పా వెంచర్ వెలవడానికి సహరించిన వ్యక్తుల్ని గాని , అధికారులనీ గానీ వదలను - ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ
ఈ శిల్పా వెంచర్ లను ఆళ్ళగడ్డ లోనే కాదు వివిధ ప్రాంతాల్లో పెట్టి ప్రజలను మోసం చేశారు మోసపోయిన వారు కూడా ధర్నాలకు దిగడం జరిగింది.సుప్రీమ్ కోర్టు గైడ్ లైన్స్ ను కూడా లెక్క చేయని శిల్పా వెంచర్ నిర్వాహకులుతమ వెంచర్ కు కేసీ కెనాల్ కాలువ అడ్డవడంతో కాలువనే ఆక్రమించిన శిల్పా వెంచర్ నిర్వాహకులు
పంటలకు సాగు నీరందించే కాలువను ఆక్రమించిన విషయాన్ని సీఎం చంద్రబాబు దృష్టికి తీస్కెళ్ళి శిల్పా వెంచర్ ఓనర్ పై చర్యలు తీసుకోనెల చేస్తామని రైతులకు హామి ఇచ్చారు.ఆన్లైన్ లో చుస్తే ప్రభుత్వ భూములు డైరెక్ట్ గా వచ్చి చూస్తే శిల్పా భూములుతప్పుడు సర్వే నెంబర్లతో కేసి కాలువ భూములను రిజిస్ట్రేషన్ చేయించుకున్న శిల్పా వెంచర్ నిర్వాహకులు.అధికారాన్ని అడ్డం పెట్టుకుని ప్రజలను భయపెట్టి ఆళ్లగడ్డలో ఈ వెంచర్ను ఏ విధంగా స్టార్ట్ చేశారో స్పష్టంగా అర్థమవుతుంది.
నామ్స్ రూల్ ప్రకారం వెంచర్లలో 10% పార్కులకు డ్రైనేజీలకు రోడ్లకు మున్సిపాలిటీకీ ఇవ్వాల్సి ఉంటుంది.శిల్పా వెంచర్స్ 60 ఎకరాలు అయితే తప్పుడు సర్వే నెంబర్లతో రిజిస్ట్రేషన్ చేసుకున్న 6 ఎకరాలను మున్సిపాలిటీలకు ఇచ్చామని నేడు చెబుతున్నారు.
కానీ ఆ 6 ఎకరాలు కూడా గవర్నమెంట్ భూములే అంటే ఆ ఆరు ఎకరాలను శిల్పా వెంచర్ ఓనర్స్ మింగేశారు.వెంచర్ లో ఉన్న క్లబ్ హౌస్ ని కూడా అక్కడ నివసించేవారు వాడుకోకూడదని రూలట శిల్పా వెంచర్ బ్రౌచర్ లో నేమో క్లబ్ హౌస్ని స్పెషల్ ఉంటుందన్నట్లు గా ప్రచురించారు.
కానీ వాడుకుంటున్నది మాత్రం ఎక్కడో ఉన్న శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే చక్రపాణి రెడ్డి కుమారుడు కార్తీక్ఇలాంటి సమస్యల గురించి వెంచర్లో నివసిస్తున్న ప్రజలు ప్రశ్నిస్తే వాళ్లకి కరెంటు లేదా త్రాగునీరు కట్ చేయడం చేస్తున్నారు.
ఎక్కడో ఉన్న మీరు ఆళ్లగడ్డకు వచ్చి ఇలాంటి తిక్క తిక్క పనులు చేస్తే ఊరుకోం కమిషన్లకు కక్కుర్తి పడే పాత ఎమ్మెల్యేలం కాదు మేము
పాత ప్రభుత్వం కాదు ఇది పాత ఎమ్మెల్యేలం కాదు మేముప్రజలకు ఇంతలా ఇబ్బంది పెడుతున్న ఈ వెంచర్ను ప్రారంభిస్తుంటే తండ్రి కొడుకులు మాత్రం సిగ్గు లేకుండా చూస్తున్నారు.కమిషన్లకు కక్కుర్తిపడి వెంచర్ నిర్మించడానికి సహకరించారు కాబట్టే ఈరోజు మీకు ఈ గతి పట్టింది.ప్రజల గురించి మీరంతా ఆలోచించే వారైతే ఆనాడే ఈ వెంచర్ను మీరు ఆపేవారు.
ప్రజలకు నేనొక్కటే మాటిస్తున్న నేను మీకు ఎప్పుడు అందుబాటులోనే ఉంటా ఏ చిన్న సమస్య వచ్చినా నాకు తెలపండి.ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా కట్టిన ఈ వెంచర్లను మళ్లీ సర్వే చేయిస్తా వారంలోనే ఆక్రమలను తొలగిస్తా.
పూడ్చిన కే.సి కాలువను జెసిబి తో తీయించి చివరి ఆయకట్టు వరకు రైతుల పంట పొలాలకు సాగునీరు అందిస్తా.జరిగిన అక్రమాలన్నింటి పైన అసెంబ్లీలో గొంతెత్తుత సహకరించిన సంబంధిత శాఖల అధికారులు కచ్చితంగా ఎక్స్ప్లనేషన్ ఇవ్వాల్సిందే..
వెంటనే జరిగిన అక్రమణాల తొలగించి మళ్లీ యధావిధిగా చివరి ఆయకట్ట వరకు సాగునీరు అందించే బాధ్యత మీదేనని సంబంధిత శాఖల అధికారులను హెచ్చరించిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

# రాజ్యసభలో వైసీపీ జీరో కాబోతోందా..?

ఆంధ్ర ప్రగతి అమరావతి జూలై 17:
వైసీపీ రాజ్యసభలో జీరో కాబోతోందా అంటే జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే ఔననే సమాధానమే వస్తోంది. సార్వత్రిక ఎన్నికలలో ఘోర పరాజయాన్ని మూటగట్టుకున్నా, రాజ్యసభలో 11 మంది సభ్యులు ఉన్నారు అంటూ ధీమా వ్యక్తం చేసిన జగన్ కు ఆ ధీమా మిగిలే అవకాశం ఇసుమంతైనా కనిపించడం లేదు.ఆ పార్టీ సభ్యులు గంపగుత్తగా కాషాయ కండువా కప్పుకుంటారన్న వార్తలు బలంగా వినిపిస్తున్నాయి. అయితే వైసీపీ రాజ్యసభ సభ్యులలో ఓ నలుగురు తెలుగుదేశం వైపు మొగ్గ చూపుతున్నారని ఢిల్లీ వర్గాల ద్వారా తెలుస్తోంది. అదెలాగంటే.. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మంగళవారం (జులై 16) కేంద్ర హెూంమంత్రి అమిత్ షాతో భేటీ అయ్యారు. ఈ భేటీ గంటకు పైగా సాగింది. సరిగ్గా కేంద్రం వార్షిక బడ్జెట్ ప్రవేశ పెట్టడానికి రోజుల ముందు జరిగిన ఈ భేటీలో విభజన హామీలు, ఐదేళ్ల వైకాపా పాలనలో అస్తవ్యస్థమైన ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితి, కేంద్రం సహకారం వంటి విషయాలు ప్రస్తావనకు వచ్చి ఉంటాయని అందరూ భావించారు. అయితే వీటితో పాటు ఆశ్చర్యకరంగా రాజ్యసభలో ఎన్డీయే బలం పెంచుకోవడం ఎలా? అన్న దానిపై కూడా అమిత్ షా, చంద్రబాబుల మధ్య చర్చ జరిగిందని తెలుస్తోంది.
కేంద్రం ప్రవేశ పెట్టే బిల్లులు రాజ్యసభ ఆమోదం ముద్ర పడేందుకు అవసరమైన బలం ఎన్డీయేకు లేదు. బిల్లుల ఆమోదానికి అడ్డంకులు లేకుండా ఉండాలంటే ఎన్డీయే కూటమికి మరో 12 మంది సభ్యులు అవసరం ఉంది. దీంతో ఈ విషయంపై



చంద్రబాబు, అమిత్ షాలు చర్చించారని విశ్వసనీయ సమాచారం. వాస్తవానికి బీజేపీకి బేషరతుగా మద్దతు ఇవ్వడానికి తెలుగు రాష్ట్రాలలో ఇటీవలి ఎన్నికలలో పరా జయాన్ని మూటగట్టుకున్న వైసీపీ, బీఆర్ఎస్ పార్టీలు సిద్ధంగా ఉన్నాయి.
ఒక వేళ అందుకు బీజేపీ అంగీకరించకుంటే వైసీపీ, బీఆర్బఎస్ పార్టీలకు రాజీనామా చేసి కాషాయి కండువా కప్పుకోవడానికి ఆ రెండు పార్టీల ఎంపీలూ సిద్ధంగా ఉన్నారు. వాస్తవానికి బయట నుంచి మద్దతు పొందడం కంటే వారిని చేర్చుకుని సొంతంగా బలం పెంచుకోవడమే మంచిదన్న అభిప్రాయంతో అమిత్ షా ఉన్నారు. అంటే బయట నుంచి మద్దతు పొందడం కంటే ఆ సభ్యులను బీజేపీలో లేదా తెలుగుదేశంలో చేర్చుకుని సొంతంగా బలం పెంచుకోవడం మేలని అమిత్ షా భావిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే వైసీపీ రాజ్యసభ సభ్యులకు గంపగుత్తగా కాషాయ కండువా కప్పే విషయంపైనే చంద్రబాబు, అమిత్ షాల మధ్య చర్చ జరిగిందని చెబుతున్నారు.
వైసీపీకి రాజ్యసభలో 11 మంది సభ్యులు ఉన్నారు. బీజేపీ గ్రీన్ సిగ్నల్ ఇస్తే వారంతా కూడా కమలం గూటికి చేరిపోవడానికి సిద్ధంగా ఉన్నారన్నది వైసీపీ వర్గాల నుంచే వినిపిస్తోంది. రాజ్యసభలో మనకు బలం ఉంది. బీజేపీకి మన అవసరం ఉంది కనుక గట్టిగా నిలబడండి అని వైసీపీ అధినేత జగన్ తన పార్టీ రాజ్యసభ సభ్యులకు నచ్చచెప్పడానికి చేసిన ప్రయత్నాలు ఫలించలేదని ఆ పార్టీ వర్గాలే అంటున్నాయి.
దాంతో ఏం చేయాలో తోచని నిస్సహాయతలో పడిన జగన్ ప్రజాదర్బార్ ను కూడా రద్దు చేసుకుని బెంగళూరు వెళ్లిపోయారని ఆ పార్టీ వర్గాలే చెబుతున్నాయి. ఆయన అక్కడ నుంచి ఎప్పుడు తాడేపల్లి తిరిగి వస్తారు. పార్టీపై ఎప్పుడు దృష్టి పెడతారు అన్న విషయంలో క్లారిటీ లేక వైసీపీ శ్రేణులు అయోమయంలో ఉన్నారు. ఆ సంగతి పక్కన పెడితే..
వైసీపీ సభ్యులను గంపగుత్తగా బీజేపీలో చేర్చుకునే విషయంపై చంద్రబాబు, అమిత్ షాల చర్చల్లో భాగంగా ఓ నలుగురు వైసీపీ రాజ్యసభ సభ్యులు బీజేపీలో కాకుండా తెలుగుదేశం గూటికి చేరడానికి సిద్ధంగా ఉన్నారన్న సంగతి బయటపడింది. అలా తెలుగుదేశం గూటికి చేరడానికి రెడీగా ఉన్న వైసీపీ రాజ్యసభ సభ్యులలో ఆర్.కృష్ణయ్య, పిల్లి సుభాష్ చంద్రబోస్, బీద మస్తాన్ రావు ఉన్నట్లు తెలుస్తోంది. వీరు ముగ్గురే కాకుండా మరో సభ్యుడు కూడా తెలుగుదేశం గూటికి చేరాలని భావిస్తున్నట్లు చెబుతున్నారు. వీరిలో బీద మస్తాన్ రావు, ఆర్.కృష్ణయ్యలు 2019లో తెలుగుదేశం ఓటమి తరువాత టీడీపీకి రాజీనామా చేసి వైసీపీలో చేరారు. మొత్తం మీద మీద రాజ్యసభలో వైసీపీ ఖాళీ అవ్వడం ఖాయమని పరిశీలకులు అంటున్నారు.

# శ్వేత పత్రాల ఎఫెక్ట్.. ఢిల్లీకి వైసీపీ నేతల క్యూ..!

(మొదటి పేజి తరువాయి)

ఆ సమయంలో రకరకాల ఆరోపణలు చేశారు. పార్టీపై బురదజల్లారు. అయినా సరే ప్రజలు జనసేన ను ఆదరించారు. అత్యధిక మెజారిటీతో గెలిపించారు. పోటీ చేసిన 21 స్థానాల్లో సంపూర్ణ విజయం కట్టబెట్టారు. అందుకే ప్రజలతో మమేకమై పని చేయాలని జనసేన అధినేత పవన్ నిర్ణయం తీసుకున్నారు. వైసీపీ నుంచి చేరికలను ప్రోత్సహించవద్దని పార్టీ శ్రేణులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.
అయితే వైసీపీ నుంచి ఇతర పార్టీలో చేరేందుకు సిద్ధమైన నేతలకు బిజెపి కనిపిస్తోంది. అందుకే వైసీపీ నేతలు ఢిల్లీలో వాలిపోతున్నారు. తెలిసిన నేతలను పట్టుకొని వారి సహాయంతో పార్టీలో చేరేందుకు సిద్ధపడుతున్నారు. అయితే ఈ విషయంలో సీఎం చంద్రబాబు ప్రత్యేక చొరవ తీసుకోకపోతే.. ఆయన విడుదల చేస్తున్న శ్వేత పత్రాలకు విలువ ఉండదు. ఆ శ్వేత పత్రాలతో వైసిపి నేతల అవినీతిని బయట పెడుతున్నారు. ఇప్పుడు ఆరోపణలు ఎదుర్కొంటున్న నేతలే నేరుగా ఢిల్లీకి క్యూ కడుతున్నారు. బిజెపిలో చేరేందుకు సిద్ధపడి పోతున్నారు. అయితే భాగస్వామ్య పార్టీగా తెలుగుదేశం అభిప్రాయం కొనుక్కోవాల్సిన అవసరం ఢిల్లీ పెద్దలపై ఉంది. ఈరోజు ఢిల్లీ వెళ్లనున్న చంద్రబాబు అమిత్ షా తో ఇదే విషయం ప్రస్తావిస్తారని టిడిపి శ్రేణులు భావిస్తున్నాయి. అవినీతిఆరోపణలు ఎదుర్కొంటున్న వైసీపీ నేతల విషయంలో ఒకటికి రెండుసార్లు ఆలోచించుకోవాలని,తమను సంప్రదించిన తర్వాతే పార్టీలో చేర్చుకోవాలని చంద్రబాబు ఢిల్లీ పెద్దలకు సూచించే అవకాశం ఉంది.అయితే వైసిపి నేతలను బిజెపిలో చేర్పించేందుకు.. కొంతమంది బిజెపి రాష్ట్ర నేతలు ప్రయత్నిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. టిడిపి తో పొత్తు ఇష్టం లేని చాలామంది నేతలు ఈ ఎన్నికల్లో సైలెంట్ అయ్యారు. వారికి పెద్దగా ప్రాధాన్యం కూడా దక్కలేదు. కానీ టిడిపి అనుకూలురు అని ముద్రపడిన నేతలకు మాత్రమే ఈసారి ఎన్నికల్లో పోటీ చేసే ఛాన్స్ వచ్చింది. అయితే టిక్కెట్లు ఆశించిన బిజెపి సీనియర్లు చాలామంది ఇప్పుడు పావులు కదపడం ప్రారంభించారు. వైసీపీ నేతలను బిజెపిలోకి తెప్పించి.. ఏపీలో వైసీపీ అండతో అసమ్మతి రాజకీయాలు చేయాలని చూస్తున్నారు. వారి ప్రయత్నాలు ఏ మేరకు సక్సెస్ అవుతాయో చూడాలి.

# కష్టాల్లో ఉన్న ప్రజలకు ఆపన్నహస్తం మంత్రి నారా లోకేష్.!

(మొదటి పేజి తరువాయి)




విషయం తెలుసుకున్న రాష్ట్ర విద్య, ఐటి మంత్రి నారా లోకేష్ వెనువెంటనే స్పందించి ఎన్ఆర్ఐ టిడిపి గల్ఫ్ విభాగాన్ని అప్రమత్తం చేసి, తక్షణమే శివను ఇండియాకు రప్పించే ఏర్పాట్లు చేయాల్సిందిగా ఆదేశించారు. శివ చేసిన వీడియోలో తాను ఎక్కడనుంచి మాట్లాడుతున్నది చెప్పకపోవడంతో అతడి అడ్రస్ ను గుర్తించేందుకు ఎన్ఆర్ఐ టిడిపి విభాగం కొంత కష్టపడాల్సి వచ్చింది. లోకేష్ ఆదేశాలతో రెండురోజులపాటు గాలించిన గల్ఫ్ టిడిపి విభాగం నాయకులు... ఎట్టకేలకు శివ అడ్రస్ ను గుర్తించి అతడు తిరిగి స్వస్థలానికి చేరడానికి కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేశారు. బుధవారం ఉదయం కువైట్ నుంచి స్వస్థలమైన చింతపర్తికి చేరుకున్న శివ మీడియాతో మాట్లాడుతూ... మంత్రి నారా లోకేష్ చొరవతో తాను బతికి బయటపడ్డానని, తాను స్వగ్రామానికి రావడానికి మంత్రి లోకేష్ చేసిన మరువలేనని కన్నీళ్ల పర్యంతమయ్యారు. శివ స్వస్థలానికి చేరడానికి సహకరించిన లోకేష్ కు ఆయన కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలియజేస్తూ... మంత్రి లోకేష్ కు తాము జీవితాంతం రుణపడి ఉంటామని అన్నారు. కేవలం సోషల్ మీడియాలో వచ్చిన వీడియో చూసి స్పందించి శివ కథను సుఖాంతం చేసిన మంత్రి లోకేష్ పై ప్రసారమాధ్యమాల్లో నెటిజన్లు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. లోకేష్ పనితీరు నేటితరం నాయకులు ఆదర్శంగా తీసుకోవాలని ఒక నెటిజన్ అభిప్రాయపడ్డారు. కష్టాల్లో ఉన్నప్రజల కోసం ఎందాకైనా వెళ్లి ఆపన్నహస్తం అందించే మీ కమిట్మెంట్ కు హ్యాట్సాఫ్ అంటూ బాలాజీగుప్త అనే నెటిజన్ లోకేష్ ను అభినందించారు.

# డిఎన్ఏ గురించి చెప్పమంటే..

## డైవర్ట్ చేస్తావు ఎందుకు సాయి రెడ్డి.?

ఆంధ్ర ప్రగతి అమరావతి జూలై 17: వైసీపీ లీడర్ విజయసాయి పరిస్థితి కుడితిలోపడ్డ ఎలుక మాదిరి తయారైంది. ఎరక్కపోయి సమస్యలో ఇరుక్కుపోవడమే కాదు.. బయటపడే మార్గం తెలియక గింజుకుంటున్నాడు.ఏం చేయాలో తెలియక.. ఏదేదో చేస్తున్నాడు. ప్రస్తుతం ఏపీలో చర్చ అంతా విజయసాయిరెడ్డి గురించే జరుగుతోంది.శాంతి అనే ఉద్యోగినితో శారీరక సంబంధం ఉందని ఆమె మొదటి భర్త మదన్ ఆరోపణలు చేశారు. తాను చెప్పేది అబద్ధమైతే..విజయసాయి డీఎన్ఏ టెస్ట్ కు సిద్ధపడాలని మదన్ సవాల్ చేశారు. తనపై వచ్చిన ఆరోపణలను మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఖండించిన విజయసాయి.. డీఎన్ఏ టెస్ట్ కు సిద్ధపడాలని మదన్ చేసిన సవాల్ పై మాత్రం స్పందించలేదు.కనీసం తను తప్పు చేయలేదు.. తనెందుకు డీఎన్ఏ టెస్ట్ కు సిద్ధపడాలని రివర్స్ లో



క్వశ్చన్ కూడా చేయలేదు. మీడియాను కెలికి అనవసరంగా బుక్ అయ్యానని అనుకున్నారేమో..ఈ వ్యవహారంపై ఇక స్పందించేందుకు అస్సలు ఇష్టపడటం లేదు.పొలిటికల్ సర్కిల్ అంతా డీఎన్ఏ టెస్ట్ గురించి మాట్లాడుకుంటూంటే.. దాన్నుంచి డైవర్ట్ చేసేందుకు విజయసాయి తాజాగా తన తెలివిని మరోసారి ప్రదర్శించారు. తనపై పడిన మరకలను తుడుచుకునే ప్రయత్నం చేయకుండా కూటమి సర్కార్ ను టార్గెట్ చేశారు. రాష్ట్రంలో జరుగుతోన్న నేరాలు, ఘోరాలపై చంద్రబాబు శ్వేతపత్రం విడుదల చేయొచ్చు కదా అంటూ ఎక్స్ లో పోస్ట్ చేశారు.విజయసాయిరెడ్డి ఈ అంశాన్ని లేవనెత్తడం వెనక వ్యూహం ఉందని అంటున్నారు. ఈ డీఎన్ఏ టెస్ట్ వ్యవహారంపై మీడియా అటెన్షన్ ను డైవర్ట్ చేసేందుకే ఆయన ఈ ట్వీట్ చేసి ఉంటారని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. జగన్ వద్ద కూడా ఇలాంటి తెలివి తేటలే ప్రదర్శించి దూరమయ్యారు అనే వాదనలకు తాజా ఎపిసోడ్ బలం చేకూర్చుతోంది.కానీ, ఈ విషయం ప్రజల్లోకి వెళ్ళిపోయింది. మరో విధంగా డైవర్ట్ చేయాలనుకున్నా.. సాధ్యం అయ్యేలా లేదు. ఇప్పుడు డీఎన్ఏ టెస్టే విజయసాయి రెడ్డి నిజాయితీని తేటతెల్లం చేయగలదు. అందుకు ఆయన సిద్దపడకపోతే మాత్రం ఎప్పటికీ అది మచ్చగానే మిగిలిపోనుంది.

# వాలెంటెన్స్ గిఫ్ట్ ఆర్టికల్స్ షాప్ ను

## ప్రారంభించిన ఎన్ఎండి ఫిరోజ్

ఆంధ్ర ప్రగతి నంద్యాల జులై 17:
నంద్యాల స్థానిక ఎన్జీవోస్ కాలనీకి చెందిన టిడిపి ముఖ్య నాయకులు పత్తి వెంకటేశ్వర్లు కుమారుడు పత్తి రాజశేఖర్ శ్రీనివాస్ సెంటర్ బాల లాడ్జ్ కింద షాప్ నెంబర్ 2 లో ఏర్పాటుచేసిన వాలెంటెన్స్ గిఫ్ట్ ఆర్టికల్స్ షాప్ ను ముఖ్య అతిథులుగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ విచ్చేసి ప్రారంభించడం జరిగింది.





ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ.. యువత చెడుదారులు పట్టకుండా వారి కాళ్లపై వారు నిలబడే విధంగా ఇలాంటి షాప్స్ ఓపెన్ చేసుకొని నలుగురికి ఉపాధి కల్పిస్తూ ముందుకెళ్లాలని కోరారు. అలాగే యువత ఉపాధి అవకాశాల కోసం తెలుగుదేశం పార్టీ ఎల్లవేళలా తోడు ఉంటుందని వారికి బ్యాంకుల ద్వారా కూడా రుణాలు కేటాయించి వారి అభివృద్ధికి తోడ్పడతామని తెలియజేయడం జరిగింది అదేవిధంగా ఈరోజు ప్రారంభించిన వాలెంటెన్స్ గిఫ్ట్ ఆర్టికల్ షాప్ యజమాని రాజశేఖర్ గారికి శుభాకాంక్షలు తెలియజేసి వారు ఇలాంటి షాపులు మరెన్నో పెట్టి అభివృద్ధి చెందాలని కోరారు.
ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామచంద్ర రావు , కళారాదన రవి కృష్ణ , చింతల సుబ్బరాయుడు , కామిని మల్లికార్జున , రాంపల్లి రామిరెడ్డి , పగడాల నాగేశ్వరయ్య , తోట రామయ్య , రామకృష్ణ , ఆర్మీ మహేష్ , చలపతి , జ్వాలా తిరుమలేష్ , మాజీ కౌన్సిలర్ రవి , పత్తి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మహానందిలో మరోసారి చిరుత సంచారం కలకలం



ఆంధ్ర ప్రగతి మహానంది, జూలై 17:
మహానంది క్షేత్రం పార్వతిపురం టోల్గేట్ ఆర్చి సమీపంలోని మైదానంలో బుధవారం ఉదయం చిరుతపులి సంచారం కలకలం రేపింది.ఆర్చి సమీపంలోని మైదానం వద్ద చిరుత పులి ఒక పంది పిల్లను చంపి తింటూ ఉండగా, స్థానికులు గమనించి కేకలు వేయడంతో, అడవి ప్రాంతంలోకి పారిపోయిందని తెలిపారు.వెంటనే స్థానికులు అటవి శాఖ అధికారులకు సమాచారం అందించారు. వారు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలిస్తున్నారు. గత వారం రోజులుగా జాడలేని చిరుత, ఒక్కసారిగా సంచారంతో భక్తులు, గ్రామస్తులు భయాందోళనలకు గురయ్యారు. అటవీ శాఖ ఉన్నత అధికారులు స్పందించి, చిరుత పులిని బంధించాలని కోరుతున్నారు.

# ఎంపీ విజయసాయి రెడ్డి విలేకరులకు క్షమాపణ చెప్పాలి

### -టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 17:




మహా న్యూస్ ఎండీ వంశిక్రిష్ణ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వైసిపి రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి పాత్రికేయులకు బహిరంగ క్షమాపణ లు చెప్పాలని నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ డిమాండ్ చేశారు.
ఈ సందర్భంగా నంద్యాల పట్టణంలో ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ ఫోరం ఆధ్వర్యంలో స్థానిక రాజ్ టాకీస్ నుంచి శ్రీనివాస్ సెంటర్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించడం జరిగింది. దీనికి తెలుగుదేశం పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేసి ర్యాలీలో పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ.. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉండే మీడియా వారిని ఇష్టమొచ్చిన భాషతో , ఇష్టం వచ్చిన పదజాలంతో వారిని పిలవడం సమంజసం కాదని . ప్రజా ప్రతినిధులు విలేకరులకు గౌరవం ఇవ్వాలని ఇలా ఎలా పడితే అలా మాట్లాడటం తప్పని మహా న్యూస్ ఎండి వంశీకృష్ణ కు విజయసాయిరెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో విలేకరులు చేసే ఆందోళనలో పాల్గొని దశలవారీగా ఆందోళనలు చేపడతామని తెలియజేశారు.ఈ నిరసన ర్యాలీకి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి సీనియర్ న్యాయవాది తాతి రెడ్డి తులసి రెడ్డి,ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫోరం పట్టణ కార్యదర్శి జగన్ మోహన్, మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ ఫోరం అధ్యక్ష కార్యదర్శులు కంభం సతీష్ కుమార్,జాకీర్ , ఉపాదక్ష్యులు పి.అర్.కుమార్, రవూఫ్, రాము, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# విధుల పట్ల నిర్లక్ష్యం, క్రమశిక్షణ ఉల్లంఘించిన ఇద్దరు పోలీసు అధికారుల సస్పెండ్

### -కర్నూలు రేంజ్ డిఐజి శ్రీ సిహెచ్. విజయరావు ఐపియస్.

ఆంధ్ర ప్రగతి కర్నూలు జూలై 17:
కర్నూలు రేంజ్ పరిధిలోని నంద్యాల జిల్లా, నందికొట్కూరు రూరల్ సర్కిల్ సిఐ ఓ. విజయ భాస్కర్, ముచ్చుమర్రి పోలీసు స్టేషన్ ఎస్సై ఆర్ . జయ శేఖర్ లను కర్నూలు రేంజ్ డిఐజి శ్రీ సిహెచ్. విజయరావు ఐపియస్ బుధవారం సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.




ముచ్చుమర్రి పోలీసుస్టేషన్ పరిధిలో ఒక బాలిక అదృశ్యం కేసులో విధుల పట్ల అలసత్వం వహించి , క్రమశిక్షణ ఉల్లంఘించడంతో నందికొట్కూరు రూరల్ సర్కిల్ సిఐ, ముచ్చుమర్రి ఎస్సై పై కర్నూలు రేంజ్ డిఐజి చర్యలు తీసుకున్నారు. విధుల పట్ల ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ఎస్పీ కి నేరుగా ఫిర్యాదు చేయండి

### ప్రజలు జిల్లా ఎస్పీ కి నేరుగా ఫిర్యాదు చేయాలి,లేదా మాట్లాడాలి అనుకున్న 9154987020 కు కాల్ చేయండి.

### -జిల్లా ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా .

ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 17:
జిల్లా ప్రజలు సెంట్రల్ కంప్లైంట్ సెల్, ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు సంబంధించిన ఫిర్యాదుల గురించి సమాచారం తెలుసుకోవడానికి, శాంతిభద్రతలకు సంబంధించిన విషయాల కొరకు మరియు నంద్యాల జిల్లా ఎస్పీని సంప్రదించాలి లేదా మాట్లాడాలి అనుకున్న ఫిర్యాదుదారులు 9154987020 నెంబర్ కు ఫోన్ చేయవచ్చు మరియు మీ యొక్క సమస్యలకు సంబంధించిన సమాచారం తెలియజేయవచ్చును.



ఆన్లైన్ మోసాలకు సంబంధించి, జాబ్ ఇప్పిస్తామని మోసం చేసిన, బిట్ కాయిన్స్ సంబంధించి, లోన్ యాప్లలో మోసపోయిన, మరి ఏ ఇతర సైబర్ మోసాలకు గురైన వారు మొదటగా 1930 నెంబర్ కు లేదా సైబర్ క్రైం ప్రభుత్వ వెబ్సైట్లో గాని, జిల్లా సైబర్ క్రైమ్ విభాగానికి సంబంధించి 9154987034 నెంబర్ కు గాని ఫోన్ చేసి సంప్రదించవచ్చునని జిల్లా ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.

# విజయసాయిరెడ్డి జర్నలిస్టులకు తక్షణమే క్షమాపణ చెప్పాలి

ఆంధ్ర ప్రగతి నంద్యాల జులై 17:
రాజ్యసభ సభ్యుడు విజయసాయి రెడ్డి విలేకరులకు తక్షణమే క్షమాపణ చెప్పాలి.తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతిరెడ్డి తులసి రెడ్డి,టి.డి.పి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.ఎం.డి ఫిరోజ్ డిమాండ్ చేశారు.
నంద్యాల జిల్లా నంద్యాల పట్టణంలో శ్రీనివాసనగర్ ప్రధాన కూడలి నందు విజయ సాయిరెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు వ్యతిరేకంగా ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టు ఫోరం నంద్యాల విలేకరులు నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో వారికి మద్దతుగా తెలుగుదేశం పార్టీ నాయకులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ,పాత్రికేయులు, అభిమానులు, టి.టి.ఆర్ అసోసియేట్ సభ్యులు తదితరులు అందరూ పాల్గొనడం జరిగింది.మహా న్యూస్ ఎండీ వంశిక్రిష్ణ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వైసిపి రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి పాత్రికేయులకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతిరెడ్డి తులసిరెడ్డి, నంద్యాల టి.డి.పి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.ఎం.డి ఫిరోజ్ డిమాండ్ చేశారు.
ఈ సందర్భంగా నంద్యాల పట్టణంలో ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ ఫోరం ఆధ్వర్యంలో స్థానిక రాజ్ టాకీస్ నుంచి శ్రీనివాస్ సెంటర్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించడం జరిగింది. దీనికి తెలుగుదేశం పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేసి ర్యాలీలో పాల్గొంటూ విజయసాయిరెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేయడం జరిగినది.ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ ప్రతిష్టాత్మకమైన చట్టసభలలో ఉంటూ పెద్దల సభలో రాజ్యసభ సభ్యుడుగా ఉన్నటువంటి విజయసాయిరెడ్డి అసభ్యకరమైనటువంటి పదజాలంతో మహాన్యూస్ విలేకరులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైనది కాదు వారిని దూషించడం చాలా హేయమైన చర్య




దుర్మార్గమైనదిగా భావిస్తున్నాను విలేకరుల సమాజానికి తక్షణమే క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.ఎం.డి ఫిరోజ్ మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉండే మీడియా వారిని ఇష్టమొచ్చిన భాషతో , ఇష్టం వచ్చిన పదజాలంతో వారిని పిలవడం సమంజసం కాదని . ప్రజా ప్రతినిధులు విలేకరులకు గౌరవం ఇవ్వాలని అహంకారపూరితంగా మాట్లాడటం తప్పని మహా న్యూస్ ఎండి వంశీకృష్ణ కు విజయసాయిరెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో విలేకరులు చేసే ఆందోళనలో పాల్గొని దశలవారీగా వారు చేసే నిరసన ఆందోళనలు చేపడతామని తెలియజేశారు.
ఈ నిరసన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి సీనియర్ న్యాయవాది తాతిరెడ్డి తులసి రెడ్డి , ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫోరం పట్టణ కార్యదర్శి జగన్ మోహన్, తెలుగుదేశం పార్టీ ఒకటో వార్డు కౌన్సిలర్ పిచ్చుక నాగర్జున తెలుగుదేశం పార్టీ నంద్యాల మండలం ప్రధాన కార్యదర్శి మండ్ల గుర్రప్ప, న్యాయవాది పురుషోత్తం, తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త డా.జి బాలస్వామి మరియు ఫ్రీలాన్స్ జర్నలిస్టు, టి.టి.ఆర్ అసోసియేట్ సభ్యులు, తదితరులు అందరు పాల్గొని మద్దతు తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ ఫోరం అధ్యక్ష కార్యదర్శులు కంభం సతీష్ కుమార్,జాకీర్ , ఉపాదక్ష్యులు పి.అర్.కుమార్, రవూఫ్, రాము, హుస్సేన్ తదితరులు పాల్గొని విలేకరులకు సంపూర్ణ మద్దతు తెలిపి విజయసాయి రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# ముత్తలూరు గ్రామంలో ప్రజలు మినరల్ వాటర్ మాత్రమే తాగాలి.

### -ఈవోఆర్డి శ్రీనివాస శర్మ.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 17:
మండలంలోనిముత్త లురు గ్రామ ప్రజలు మినరల్ వాటర్ మాత్రమే తాగాలని ఈవోపీఆర్డి శ్రీనివాస శర్మ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ముత్తలూరు గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాల వలన గ్రామములోని చేతి పంపుల లలో నీ నీరు ల్యాబ్ టెస్టింగ్ పంపడం జరిగిందన్నారు. ఈ పరీక్షల్లో నీరు త్రాగు టకు పనికి రాదని, మరియు అనాధ వృద్ధాశ్రమం వద్ద ఉన్న చేతి పంపుల నీరు కలుషితమైనది అలాగే నరసాపురం పాఠశాల దగ్గర ఉన్నవద్ద ఉన్న చేతి పంపు కూడా త్రాగుటకు పనికి రాదని కేవలం ప్రభుత్వ కుళాయి నీరు మాత్రమే ఉపయోగించుకోవాలని శుద్ధ జలం నీరును మాత్రమేత్రాగుటకు ఉపయోగించాలని తెలిపారు. వర్షాలు కురిసి నప్పుడుకాచి చల్లార్చి వడపోసిన నీటిని త్రాగాలి అనీ ఆయన కోరారు. పంచాయితీ కార్యదర్శి ఈ విషయం పై ప్రజలలో అవగాహన కల్పించాలని వీలు ఉన్న చోట్ల చేతి పంపులు ను క్లోరినేషన్ చేయించాలనివాటర్ ట్యాంక్ ను ప్రతీ 15రోజులకు శుభ్రపరచి క్లోరినేషన్ చేయించాలని తెలిపారు.

# పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు

## తెలియజేసిన ఎన్ఎండి ఫిరోజ్ , ఎన్ఎండి ఫయాజ్



ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 17: నంద్యాల స్థానిక 8 వార్డు ఉప్పరి పేటకు చెందిన టిడిపి నాయకులు అనుపూరి ఈశ్వర్ , ఇలియాస్ (ఇల్లు) , 12 వార్డుకు చెందిన గాలి చంద్రశేఖర్ గార్ల పుట్టినరోజు సందర్భంగా నంద్యాల టిడిపి పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు కేకులు కట్ చేసి వారికి నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అలాగే వీరు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని టిడిపి పార్టీకి మరింత సేవలందించి ఉన్న స్థాయి నుంచి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు . ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సామాన్యులకు పట్టపగలే చుక్కలు చూపిస్తున్న కూరగాయల ధరలు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 17: అమాంతంగా పెరిగిపోయిన కూరగాయల ధరలు సామాన్యులకు పట్టపగలే చుక్కలు చూపిస్తున్నాయి. ప్రస్తుతం ప్రతి ఇంటిలో ఎవరో ఒకరు అనారోగ్యంతో ఉండడంతో డాక్టర్లు తప్పనిసరిగా ఆకుకూరలు, కూరగాయలు వాడాలని సూచిస్తున్నారు. కానీ మార్కెట్ కి వెళితే ప్రతి సామాన్యుడి పరిస్థితి ఏం తినేటట్టు లేదు ఏం కొనేటట్టు లేదు అన్న చందాన మారిపోయింది. ఏ కూరగాయ కొనాలన్నా దాదాపు 50 రూపాయల నుండి 80 రూపాయల వరకు కేజీ ధర పలుకుతుంది. దీంతో కూరగాయలు కొనే స్థితిలో సామాన్యులు లేరు. పోషకాహారం తినాలన్న పేదవాడి ఆశలు నిరాశలవుతున్నాయి. ప్రతి వంటకానికి తప్పనిసరిగా టమోటా, ఉల్లిగడ్డలు, వెల్లుల్లిపాయలు తప్పనిసరి. వాటి ధరలను అటువైపు వెళ్లడానికి కూడా సామాన్యులు భయపడుతున్నారు. మండుతున్న అధిక ధరలు సామాన్యుల కంట కన్నీరు పెట్టిస్తున్నాయి. ఉత్పత్తి తక్కువగా ఉండటమే ఎందుకు కారణమని విశ్లేషకులు చెప్తున్నారు. ప్రభుత్వం ప్రతి గ్రామంలో రైతు బజార్లను ఏర్పాటు చేసి కూరగాయల ధరలను అదుపులోకి తేవాలని ప్రజలు కోరుతున్నారు

# నేటి నుంచి జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం




**అమరావతి** ఆంధ్ర ప్రగతి **జూలై 17:** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నాయకత్వంలోని జనసేన పార్టీకి ప్రస్తుతం 6.47 లక్షల మంది క్రియాశీలక సభ్యులు ఉన్నారు. తాజాగా, 9 లక్షల క్రియాశీలక సభ్యత్వాలు నమోదు చేయడమే లక్ష్యంగా రేపటి నుంచి కొత్త సభ్యత్వాల నమోదు చేపట్టనున్నారు. జులై 18 నుంచి 28 వరకు జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం జరగనుంది. క్రియాశీలక సభ్యత్వం పొందే ప్రతి ఒక్కరికీ ప్రమాద, జీవిత బీమా కూడా అందించనున్నారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో... కొత్త సభ్యులను చేర్చుకోవడంతో పాటు, పాత సభ్యత్వాల రెన్యువల్ కూడా చేపట్టనున్నారు.గతంలో సభ్యత్వాల నమోదుకు 15 మంది జనసేన పార్టీ వాలంటీర్లకు మాత్రమే లాగిన్ ఐడీ ఇచ్చేవాళ్లు. ఈసారి 50 మంది జనసేన పార్టీ వాలంటీర్లకు లాగిన్ ఐడీ ఇస్తున్నారు.

# కేంద్ర ప్రభుత్వం తెచ్చిన గెజిట్ రాష్ట్ర సాగునీటి హక్కులను హరించడమే

**-జీవో నెంబరు 4375(ఈ) ఆంధ్రప్రదేశ్ కు ఉరితాడే. -జీవో రద్దు దిశగా చంద్రబాబు నాయుడు కృషి చేయాలి.**

**-రాజ్యాంగబద్ధ నీటి హక్కులను కాపాడాలని కోరుతూ ముఖ్యమంత్రికి లేఖ వ్రాసిన బొజ్జా దశరథరామిరెడ్డి.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల జులై 17: ఆంధ్రప్రదేశ్ సాగునీటి హక్కులకు విఘాతం కలిగించే విధంగా కేంద్రం తెచ్చిన గెజిట్ నోటిఫికేషన్ రద్దుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేయాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

కేంద్ర ప్రభుత్వం తెచ్చిన జి.వో లోని నూతన విచారణ అంశాలతో బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ చేపట్టిన విచారణలో ఆంధ్రప్రదేశ్ నీటి హక్కులకు విఘాతం కలిగే దిశగా ప్రమాదం ఘంటికలు స్పష్టంగా వినిపిస్తున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ రద్దుకై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు దశరథరామిరెడ్డి బుధవారం లేఖ వ్రాసారు.ఈ సందర్భంగా దశరథరామిరెడ్డి నంద్యాల సమితి కార్యాలయంలో మాట్లాడుతూ..



కేంద్ర ప్రభుత్వం తీసుకొని వచ్చిన గెజిట్ నోటిఫికేషన్ ఎస్.వో. 4375(ఈ) తేదీ 6.10.2023, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నీటి హక్కులపై తీవ్రమైన ప్రతికూల పరిస్థితులను కలగజేస్తుందని లేఖలో వివరించారు. ఈ నోటిఫికేషన్ ద్వారా కొత్తగా చేర్చిన చర్చనీయ అంశాలు ను పరిగణలోకి తీసుకొని బ్రిజేష్ కుమార్ కమిటీ చేపడుతున్న విచారణలు ప్రమాద ఘంటికలు మ్రోగిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.బచావత్ ట్రిబ్యునల్ కృష్ణా నది జలాలను ప్రాజెక్టుల వారీగా పంపకం చేసిన విషయం తెలిసిందేనని, బచావత్ ట్రిబ్యునల్ కేటాయింపులను సుప్రీంకోర్టులో కూడా మార్చడానికి వీలు లేకుండా పార్లమెంటు చట్టం చేసిన విషయయాన్ని ఈ సందర్భంగా బొజ్జా గుర్తు చేసారు. ప్రాజెక్టుల వారీగా నీటి పంపకాన్ని కొనసాగించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన చట్టంలో కూడా పొందుపరచారని ఆయన పేర్కొన్నారు.కాని వీటన్నిటిని కాదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాగునీటి హక్కులను కాలరాస్తూ కృష్ణా జలాల పునఃపంపిణీ ద్వారా తెలంగాణ రాష్ట్రానికి లబ్ధి చేకూరేలాగా కేంద్ర ప్రభుత్వం జి. వో. ను తీసుకొని రావడంపై ఆయన ఆక్షేపించారు. ఆంధ్రప్రదేశ్ నీటిహక్కులను కాలరాసే విధంగా ఉన్న ఈ జీవో తక్షణమే రద్దు చేయించాలని గత ప్రభుత్వానికి ఎన్ని విజ్ఞప్తులు చేసినా, ఈ రాజ్యాంగ విరుద్ధమైన గెజిట్ నోటిఫికేషన్ ను కేంద్ర ప్రభుత్వం తీసుకొని రాకుండా నిలువరించడంలో, అదేవిధంగా చట్టపరంగా దీనిని అడ్డుకోవడంలో గత ప్రభుత్వం విఫలమైందని ఆవేదన వ్యక్తం చేశారు. దీని పర్యవసానంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నీటి హక్కులను ఎన్ బ్లాక్ గా తీసుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రాజెక్టుల నీటి హక్కులను పునఃసమీక్షించి తెలంగాణ ప్రాజెక్టులకు కేటాయించే దిశగా బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ విచారణ ప్రారంభించింది.ఈ విచారణల సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ముందుంచిన "స్టేట్ మెంట్ ఆఫ్ కేస్" కు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమాధానం ఇవ్వడానికి చివరి అవకాశంగా నాలుగు వారాల సమయాన్ని ఈ నెల 15 న జరిగిన విచారణ సందర్భంగా ఇచ్చిందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ నీటి హక్కులకు విఘాతం కలిగించే కేంద్ర ప్రభుత్వ నోటిఫికేషన్ కు సంబంధించిన ప్రమాదపు ఘంటికలు మోగుతున్నాయనీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తక్షణమే స్పందించి, కేంద్ర ప్రభుత్వం తెచ్చిన రాజ్యాంగ విరుద్ధ గెజిట్ నోటిఫికేషన్ రద్దు దిశగా తక్షణమే స్పందించి, ఆంధ్రప్రదేశ్ సాగునీటి హక్కులను కాపాడాలని దశరథరామిరెడ్డి ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేసారు.

ఈ విషయమై చంద్రబాబునాయడు తక్షణమే అఖిలపక్షాన్ని ఏర్పాటు చేసి ఈ జీవో రద్దు చేసే దిశగా ప్రధానమంత్రి మీద ఒత్తిడి తేవాలని బొజ్జా కోరారు.

# చెట్లను పెంచండి పర్యావరణాన్ని కాపాడండి







ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 17: చెట్లను పెంచి పర్యావరణ పరిరక్షణలో భాగంగా నంది పైపులు అధినేత్రి శ్రీమతి సుజల ఆధ్వర్యంలో ఎస్పీవై రెడ్డి టౌన్ షిప్ ఎస్ఆర్బిసి రోడ్, టిడ్కో హౌసెస్ పక్కన ఎస్పివై రెడ్డి టౌన్ షిప్ నందు మొక్కలు నాటే కార్యక్రమము చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీమతి సుజల మాట్లాడుతూ మొక్కలు నాటండి పర్యావరణాన్ని కాపాడాలని ప్రతి ఒక్కరూ ఒక్కొక్క మొక్క నాటి దాని బాధ్యతలు తీసుకోవాలని ఆమె కోరారు గత వేసవికాలంలో విపరీతమైన ఎండలకు కారణం వృక్ష సంపద లేకపోవడమే ప్రతి ఒక్కరు మొక్కలు నాటి నీరు పోసి చెట్లను పెంచడం మన బాధ్యత అని నంది గ్రూప్ ఆఫ్ కంపెనీ అధినేత శ్రీమతి సుజల అన్నారు. వేప కానుగ చెట్ల వల్ల మనం పీల్చే గాలిలోని క్రిములను నివారించి మనకు స్వచ్ఛమైన గాలినిస్తాయని అని అన్నారు ప్రతి ఒక్కరూ చెట్లను పెంచి వాటిని పరిరక్షిద్దాం కాలుష్యాన్ని నివారిద్దాం అంటూ పిలుపునిచ్చారు. నంది గ్రూప్ ఆఫ్ కంపెనీ అధినేత్రి శ్రీమతి సుజల ఆధ్వర్యంలో సుమారు 500 మొక్కలు నాటి వాటికి ఎరువులు వేసి మొక్కలను సంరక్షించాలని కార్మికులకు పిలుపునిచ్చారు. మన దేశంలో ప్రతి రోజూ 15 వేల టన్నుల కంటే ఎక్కువగా చెత్త ఉత్పత్తి అవుతోంది. వివిధ రకాల ప్లాస్టిక్ వ్యర్థాలు కొన్ని వందల సంవత్సరాల వరకు భూమిలో నాశనం కాకుండా నిల్వ ఉండి భూమి ఉత్పాదక శక్తిని తగ్గిస్తున్నాయి. పశు పక్ష్యాదులు వీటిని తినడం వల్ల చనిపోతున్నాయి. ప్లాస్టిక్ కాలుష్యం ప్రమాదానికి సంకేతం మొక్కలు నాటడం అడవుల పెంపకం మరియు చెట్ల పెంపకం గ్లోబల్ వార్మింగ్, నేల కోత మొదలైనవాటిని తగ్గించడం ద్వారా మన పర్యావరణాన్ని రక్షించడంలో సహాయపడతాయని తెలిపారు.ఇటువంటి కార్యక్రమాలు ముందు ముందు ఇంకా చేపడతామని దీనికి అందరి సహకారం కావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# పప్పు అన్నారు

## పటిష్టంగా తయారైన రాహుల్ లోకేష్.!



**ఆంధ్ర ప్రదేశ్ అమరావతి జూలై 17:** పప్పు%౯% రాజకీయాల్లో కొన్ని రోజులుగా వినిపించిన పదం ఇది.. జాతీయ రాజకీయాల్లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని అధికార బీజేపీ నాయకులు పప్పు అని సంబోధిస్తూ గేలి చేశారు.వారసత్వ రాజకీయాలు చేస్తున్నారని, రాజకీయ పరిణతి లేదని, పార్టీని గెలిపించే లక్షణాలు లేవని విమర్శించారు. ప్రధాని నరేమంద్రమోదీ సైతం రాహుల్‌ను పప్పు అని సంబోధించారు. ఇక ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబు నాయకుడు తనయుడు మంత్రి నారా లోకేష్‌ను కూడా వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఆ పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు పప్పు అని ఎగతాళి చేశారు. తెలుగు పదాలు పలకడం కూడా రాదని గేళి చేశారు. రాజకీయాలకు పనికిరాడని ఎద్దేవా చేశారు. ఇద్దరు నేతలు ఐదేళ్లు ఈ అవమానాలను భరించారు. ఎవరు ఎన్ని విమర్శలు చేసినా పట్టించుకోలేదు. కానీ, అధికారంలో ఉన్నామన్న అహంకారంతో అటు బీజేపీ, ఇటు వైసీపీ నాయకులు రాహుల్‌గాంధీని, లోకేశ్‌ను ఉద్దేశించి నేసిన ఎగతాళిని ప్రజలు పట్టించుకున్నారు.

### ఇష్టానుసారం మాటలు..

2019 నుంచి 2024 వరకు రాహుల్‌గాంధీపై పప్పు అనే విమర్శలు తీవ్రమయ్యాయి. ముఖ్యంగా 2019 ఎన్నికల సమయంలో రాహుల్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉన్నారు. ఆయన సారథ్యంలో పార్టీ ఘోరంగా ఓడిపోయింది. కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కించుకలేదు. ఇక లోక్‌సభ ఎన్నికల్లో రెండు స్థానాల్లో పోటీ చేసిన రాహుల్‌గాంధీ ఒకస్థానంలో ఓడిపోయారు. ఇదే సమయంలో బీజేపీ సింగిల్‌గా 2014 కన్నా ఎక్కువ సీట్లు సాధించింది. ఇదే బీజేపీ నేతలకు అధికారం తలకెక్కేలా చేసింది. దీంతో రాహుల్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు.

### మోదీ సైతం..

ఇక ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రచారానికి వెళ్లిన ప్రధాని మోదీ సైతం రాహుల్‌పై పప్పు అని ఎగతాళి చేశారు. వివిధ 'దళ్ (ఫ్రంట్లు)' 'దాల్-దాల్' తప్ప మరొకటి కాదన్నారు. ఇక కేంద్ర మంత్రులు, ఇతర నాయకులు అయితే ఇష్టానుసారం రాహుల్ గాంధీ గురించి మాట్లాడారు.

### కసిగా పనిచేసిన రాహుల్..

ఇదిలా ఉంటే.. గత అనుభవాలను, విమర్శలను, ఎగతాళిని రాహుల్ ఛాలెంజ్‌గా తీసుకున్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో కసిగా పనిచేశారు. ఎలాగైనా అధికారంలోకి రావాలని, బీజేపీని ఓడించాలన్న కసి పెంచింది. దీంతో రాహుల్‌ను పాదయాత్రకు ప్రేరేపించాయి. గతంలో దేశంలో ఏ నాయకుడు చేయనట్లుగా కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు పాదయాత్ర చేశారు. తెలంగాణ, కర్ణాటక, ఉత్తరప్రదేశ్, పంజాబ్ లాంటి రాష్ట్రాలో పార్టీని బలోపేతం చేశారు. నాయకులను ఏకతాటిపైకి తెచ్చారు. ఫలితంగా 2024లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేలేకపోయినా ప్రతిపక్ష హోదా తీసుకొచ్చారు. పరిణతి గల నేతగా ఎదిగారు.

### లోకేశ్‌పై తీవ్ర విమర్శలు..

ఇక 20219 అసెంబ్లీ ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ ఘోరంగా ఓడిపోయింది. ఈ ఎన్నికల్లో చంద్రబాబు కొడుకు నారా లోకేశ్ మంగళగిరి నుంచి పోటీ చేసి ఓడిపోయారు. ఈ ఎన్నికల్లో వైసీపీ 151 సీట్లతో అధికారంలోకి వచ్చింది. జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు. భారీ మెజారిటీతో అధికారంలోకి వచ్చిన వైసీపీ టీడీపీని చిన్నచూపు చూడడం మొదలు పెట్టింది. విపక్ష నేత చంద్రబాబుతోపాటు ఆయన కొడుకు లోకేశ్ టార్గెట్‌గా విమర్శలు చేసింది. లోకేశ్‌ను అయితే నాయకుడిగా కూడా పరిగణించలేదు. ఎమ్మెల్సీగా ఉన్నా.. ఆయనకు గౌరవం ఇవ్వలేదు.

### ఓడిన చోటే గెలిచి..

కానీ లోకేశ్ విమర్శలను పెద్దగా పట్టించుకోలేదు. ఆయనలో వైసీపీ విమర్శలు కసిని పెంచాయి. దీంతో ఎన్నికల సమయంలో లోకేశ్ సైతం పాదయాత్ర చేశారు. యువ గళం పేరుతో పాదయాత్ర ప్రారంభించారు. ఆయన పర్యటన సందర్భంగా కూడా వైసీపీ నాయకులు తీవ్రంగా ఎగతాళి చేశారు. మాటల తడబాటును సోషల్ మీడియాలో ట్రోల్ చేశారు. పాదయాత్ర వెంట ఎవరూ లేరని విమర్శించారు. కానీ, అయినా లోకేశ్ పట్టుదలతో ముందుకు సాగారు. పార్టీని బలోపేతం చేశారు. 2024 ఎన్నికల్లో అదే మంగళగిరి నుంచి లోకేశ్ గెలవడమే కాకుండా.. టీడీపీ కూటమి ఏపీలో వైసీపీని మించిన సీట్లు సాధించి అధికారంలోకి వచ్చింది.